






# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 12, మే, 2025



## మండల అధ్యక్షుడిపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు

- ఎమ్మెల్యేని విమర్శస్తే ఊరుకోమంటున్న నాయకులు
- తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు
- మండల అధ్యక్షుడికి పదవిపై ఉన్న శ్రద్ధ పనిపై లేదు
- గ్రూపు రాజకీయాలు చేస్తే పతనం తప్పదు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుపుకొని మండలంలో పార్టీని బలోపేతం చేయవలసిన బాధ్యతాయుతమైన మండల అధ్యక్షుడి పదవిలో ఉన్న వ్యక్తి గ్రూపు రాజకీయాలు చేస్తూ భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఎమ్మెల్యే వెంకటరావు పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని చర్ల మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ అన్నారు. చర్ల మండల కేంద్రంలో ఆదివారం ఆయన అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అవుల విజయభాస్కర్ రెడ్డి, మరికొందరు కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేయడాన్ని సమావేశంలో పాల్గొన్న వారందరూ ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి పార్టీలో చేరిన వారిని వలస నాయకులు అనడం తగదని హితవు పలికారు.



వివరాలు 2 లో..

## ఎంసెట్ పరీక్షా ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

ఖమ్మం టౌన్, సూర్య న్యూస్ : పరీక్షా ఫలితాలలో ఖమ్మం శ్రీచైతన్య విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగాలలో రాష్ట్ర స్థాయిలో 50లోపు, 100లోపు, 500లోపు అత్యుత్తమ వరుస . వి. కుశాల్ (హెచ్.టి.నెం.2521హెచ్ 05157) 5 285 , వై.నిశాంత్ (హెచ్.టి.నెం.2525 కె 02075) 5 615 ర్యాంకు వంటి టాప్ 222, 253, 301, 321, 334, 423, 491, 575, 653, 653, 855, 908, 968, వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించి విజయ కేతనం ఎగురవేశారు. అదే విధంగా స్టేట్ 100 లోపు 2 ర్యాంకులు, 500 లోపు 9 ర్యాంకులు, 1000లోపు 15 ర్యాంకులు, 2000లోపు 24 ర్యాంకులు, 5000లోపు 57 ర్యాంకులు, 10000లోపు 144 ర్యాంకులు సాధించి ఉత్తమ ఫలితాల ప్రభంజనం సృష్టించారు.



8లో

## కృష్ణవేణి ఐఐటి, మెడికల్ అకాడమీ ప్రభంజనం



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్ : ఎంసెట్ పరీక్షా ఫలితాలలో కృష్ణవేణి కాలేజీ కళాశాల విద్యార్థులు విజయఢంకా మ్రోగించారు . జేఇఇ మెయిన్స్, ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన కళాశాల విద్యార్థులు తెలంగాణ ఎప్ సెట్ లోను తమ ప్రతిభ కనబర్చారు. వై .గీతికా శ్రీ -297, పి. మణిచంద్ర సాయి - 558, టి. కోమలి 969, పి. సిరి మహాలక్ష్మి - 974, కె.మహేష్ బాబు - 1899, బి. జోష్ణ - 2317, పి. భార్గవి - 2387, యస్.కె. అబ్దుల్ సమద్ - 2548, వైష్ణవి - 3019, యశ్వని - 3182, యస్ కె. ఇర్ఫాన్ - 3291, ఆర్. సీతా రామకృష్ణ - 4828, కె హాసిని - 4890, దినేష్ 4924, నవ్య శ్రీ 5411 , భావన 5439, స్వప్నిక 5524, కె.కరుణ శ్రీ 5556, జ్ఞాన మహేశ్వర్ 5722, సాయి సంజన 6442, సుహాస్ 6564, సాయి నీతిక 6611,

2వ పేజీలో...



## ఘనంగా ఆర్జేసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఖమ్మం టౌన్, సూర్య న్యూస్: ఖమ్మం నగరం లోని ఆర్జేసి డిగ్రీ కళాశాల 2000బి2003 బిఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు పలుకరించుకుంటూ సందడి చేశారు. ఆటపాట లతో ఉత్సాహం గా గడిపారు. ఒక్కసారిగా చిన్న పిల్లలుగా మారి పోయి డ్యాన్స్‌లతో హుషారుగా గడిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హాజరు కాగా విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొంటూ ఉల్లాసంగా గడిపారు.

2వ పేజీలో...



## రహదారి సమస్యలు పరిష్కరించాలి

రోడ్డెక్కిన నల్లివారిగూడెం గ్రామస్తులు..

2లో

సూర్య

సోమవారం 12, మే, 2025

# మండల అధ్యక్షుడిపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారు ఎవరైనా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏ కార్యక్రమానికైనా ముందుగా మండల అధ్యక్షుడికే సమాచారం వస్తుందని ఆ సమాచారాన్ని నాయకులకు, కార్యకర్తలకు చేరవేయడంలో మండల అధ్యక్షుడు ఘోరంగా విఫలమవుతున్నారన్నారు. బయటి ప్రాంతాల నుండి వచ్చిన ముఖ్య నాయకులను మండల కాంగ్రెస్ శ్రేణులకు పరిచయం చేసే బాధ్యత మండల అధ్యక్షుడిదేనని ఆయన ఆ బాధ్యత మరిచి వచ్చిన ప్రజా ప్రతినిధులతో ఫోటోలు దిగుతూ మిగిలిన వారిని పట్టించుకోవడంలేదని అన్నారు. మంత్రిగారితో ఫోటోలు దిగడంలో ఉన్న శ్రద్ధ లోకల్ నాయకులను కార్యకర్తలను మంత్రిగారికి పరిచయం చేయడంలో లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చర్లకు వచ్చి పరిచయస్తుల ఇంట్లో అల్పాహారం తీసుకుంటే ఆ విషయాన్ని మండల అధ్యక్షుడు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాడని, ఎవరు ఎవరి ఇంటికి వెళ్లాలో ఈయనే డిసైడ్ చేస్తారా అంటూ మండిపడ్డారు. ఒక నియోజకవర్గ శాసనసభ్యుడు పరిచయస్తుల ఇంటికి వెళ్లాలంటే మండల అధ్యక్షుడి అనుమతి కావాలా అంటూ ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇతర రాజకీయ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని..... ఎన్నికల సమయంలో వారి కృషి మరువలేనిదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో మండల అధ్యక్షుడి సొంత ఊరైన గొమ్ముగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థికి ఎన్ని ఓట్లు పడ్డాయో ఒకసారి చూసుకొని ఆ తర్వాత మాట్లాడాలని కోరారు. 10 సంవత్సరాలుగా మండల అధ్యక్ష పదవిలో ఉండి కనీసం ఒక్క వార్డు నెంబర్ ని కూడా గెలిపించలేని ఆయనకు ఎమ్మెల్యేని విమర్శించే అర్హత లేదని ఖరాఖండీగా చెప్పారు. పాత, కొత్త కాంగ్రెస్ నాయకులు అంటూ వేరు చేసి మాట్లాడుతూ గ్రూపులు కట్టడం తగదని అన్నారు. పార్టీ కోసం పని చేసే వారిపై విమర్శలు తప్ప మండలాధ్యక్షుడు చేసిందేమీ లేదని, వసుధైక కుటుంబం లాంటి కాంగ్రెస్ పార్టీలో వర్గాలను తయారు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మండల అధ్యక్షుడు సీనియర్ నాయకులను కూడా తప్పుదోవ పట్టిస్తూ ఇప్పటివరకు లేని వర్గాలను కొత్తగా తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు.పదవి తప్ప పార్టీ పనులను పట్టించుకోడని విమర్శించారు.

### లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగానే జరుగుతుంది

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగానే జరుగుతుందని, ఎటువంటి అవినీతికి తావు లేకుండా కమిటీల ద్వారా అర్హులైన వారిని సిఫారసు చేశామని తెలిపారు. ఇందిరమ్మ కమిటీల జాబితాలు మార్చారని ఆరోపిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాబితాలు వారే తయారుచేసిన సంగతిని గుర్తు చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తీసుకువచ్చే పనులు తాము చేయబోమని స్పష్టం చేశారు. నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం చేతకాక అందరి మనిషిగా ఉన్న ఎమ్మెల్యే వెంకటరావుపై ఆరోపణలు చేయడం తగదని అన్నారు. ఏ పార్టీ నుండి వచ్చినా ప్రస్తుతం కాంగ్రెస్ జెండా నీడలోనే ఉన్నామని పార్టీ సిద్ధాంతాలకు తాము కట్టుబడే ఉంటున్నామని తెలిపారు. ప్రజా నాయకుడైన ఎమ్మెల్యేను విమర్శించే ముందు పార్లమెంట్ ఎన్నికల సమయంలో మండల అధ్యక్షుడు చేసిందేమిటో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. విమర్శలు ఇలాగే కొనసాగితే ఎంపీ ఎన్నికల సమయంలో మండల అధ్యక్షుడు పాల్పడిన అవినీతిని ఆధారాలతో సహా బయటపెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండెపూడి భాస్కరరావు, ఇందుల రమేష్, పోలిన లంక రాజు, కొసరాజు రాజాబాబు, తాండవ రాయుడు, విజయ్ నాయుడు, అలవాల బాలు, బోర పెద్దిరెడ్డి, ఆలం ఈశ్వర్, బోళ్ళ వినోద్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రుంజ రాజా, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి సమస్యలు పరిష్కరించాలి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** గత రెండు సంవత్సరాలుగా మధ్యలో ఆగిపోయిన రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చి రోడ్డు సమస్యల పరిష్కరించకుండా అధికారులు పబ్బం గడుపుతున్నారని ఆగ్రహించిన గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. మండల పరిధిలోని నల్లివారిగూడెం గ్రామం వెళ్లే రోడ్డును ప్రారంభించి సగంలోనే ఆపేయడంతో పలుమార్లు సంబంధిత అధికారులకు స్థానిక నాయకులకు తెలిపిన పట్టి పట్టనట్లు వ్యవహరించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ క్రమంలోనే వాహనాలు భారీగా నిలిచిపోయి రెండు గంటలపాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ధర్నాను ఆపేది లేదని గ్రామస్తులు పట్టుపట్టడంతో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మండల నాయకులు పగడాల రాంబాబు గ్రామస్తులకు సర్ది చెప్పి ధర్నాను విరమించుకోవాలని కోరారు. ఈ దిశలోనే ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో చేరవాణిలో మాట్లాడించి ధర్నాను విరమింప చేశారు. సాధ్యమైనంత త్వరగా రోడ్డు సమస్యను పరిష్కరిస్తామంటూ ఎమ్మెల్యే జారే చేరవాణిలో తెలిపినట్లు సమాచారం. ఈ దిశలోనే స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి గ్రామస్తులకు నచ్చచెప్పే తీరు అక్కడున్న స్థానికులను ఆకర్షించింది, మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి గ్రామస్తులకు నచ్చజెప్పడంతో ఆగ్రహంతో ఉన్న గ్రామస్తులు శాంతించి అక్కడ నుంచి వెళ్ళిపోయారు.

# పార్టీ విస్తరణకు సిపిఐ శ్రేణులు కృషి చేయాలి




సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేవిధంగా కృషి చేయడం ద్వారా పార్టీ విస్తరణకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికవర్గానికి, పేదప్రజలకు అనునిత్యం సేవలందించేది కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీనేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు అందించిన సేవల ఫలితంగాలో రోజురోజుకు జనాదరణ పెరుగుతుందని అన్నారు. కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని, ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి ఐఐటి, మెడికల్ అకాడమీ ప్రభంజనం

మొదటి పేజీ తరువాయి



యస్ కె. బుశ్ర – 7053, మహాతేజ 7353, జి. పాల్ జాషువా 7728, పి. నిఖిలేష్ 7800, ధ్రునితా శ్రీ 8075, రక్షిత 8175, నాగలక్ష్మి 8360, యండి. సామియా సామర్ 8538, యన్. వివేక్ 8779, బి. రోహిత్ గని 8945, జి. అఖిల –8979, ఏ. భరత్ – 9163, టి. కృష్ణవేణి– 9514, జి.ప్రవీణ 9519, సృష్టి సాహు –9563, అనుముల భరత్ – 9617, కె. మౌనిక – 9714, టి – ప్రశాంత్ 9718, ఏ. రోహిత్ – 9843 కళాశాలకు విద్యార్థులు ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వర్ రావు , యార్లగడ్డ వెంకటేశ్వర రావు , ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య , అకాడమిక్ డీన్ ఏలూరి వంశికృష్ణ , ఏ.ఓ.నిరంజన్ కుమార్, అధ్యాపకులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా ఆర్జేసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మొదటి పేజీ తరువాయి





ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. తమ కళాశాల నుండి. ఇప్పటి వరకు 25 వేల మంది విద్యార్థులుబయటకు వెళ్ళి వివిధ రకాల ఉద్యోగాలలో స్థిర పడటం అభినందనీయం అన్నారు.తమ విద్యార్థులు సేవా రంగంలో ఎల్ల వేళలా ముందు టారని తెలిపారు. ఆర్జేసి కళాశాల అంటే క్రమ శిక్షణ కు మారుపేరని తెలిపారు. దీనిని భవిష్యత్ లోనూ చెప్పు కొనేలా విద్యార్థులు మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ శ్రీనివాస రెడ్డి, బోటనీ లక్ష్మణ్ రావు,ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, పూర్వ విద్యార్థులు రామారావు, నాగమణి, చైతన్య, సుప్రియ, వెంకటేశ్వర్లు,సాగర్ తదితరులు పాల్గొన్నారు...

# ఈ సృష్టిలో అమ్మను మించిన దైవం లేదు

### అమ్మ ప్రేమను మించి మరే ప్రేమ లేదు

### మాజీ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

### పలు శుభకార్యాలకు హాజరై ఆశీర్వచనాలు అందజేత






**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ సృష్టిలో అమ్మను మించిన దైవం లేదని మాజీ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు.ప్రపంచ మాతృ దినోత్సవాన్ని ఆదివారం కొత్తగూడెం మున్సిపాలిటీలోని రామవరంలో జంజర్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరై అమ్మ ప్రేమను గురించి మాట్లాడారు. ఈ సృష్టిలో అమ్మ ప్రేమకు మించి ఈ సృష్టిలో మరే ప్రేమ లేదని తెలిపారు. అనంతరం ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కుమార్తెల వివాహానికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం విద్యానగర్ కాలనీలో జరిగిన పంచకట్టు, చెవులు కుట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు ఖాజా భక్ష్, సుధీర్, మధు,పూర్ణచందర్, షణ్ముఖ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 12, మే, 2025

# కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**ఆవు నూరి మధు**

**మావోయిస్టులతో చర్చలు జరపాలి**

**ఈ నెల 13న ఇల్లందులో జరుగు ప్రదర్శనను జయప్రదం చేయండి**




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని మావోస్టులతో చర్చలు జరపాలని, ఈనెల 13న ఇల్లందులో జరిగే ప్రదర్శన జయప్రదం చేయాలని సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అఖిలపక్ష సమావేశం తరఫున పిలుపునిచ్చారు.ఆపరేషన్ కాగారు ను వ్యతిరేకిస్తూ ఆదివారం ఇల్లందులోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష,ఆదివాసి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో మధు పాల్గొని మాట్లాడారు.చత్తీస్గఢ్ లో ఆపరేషన్ కగార్‌ను కేంద్ర ప్రభుత్వం ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని సిపిఐ (ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధుతో పాటు కాంగ్రెస్ పట్టణ నాయకులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుదర్శన్ కోరి,సిపిఐ జిల్లా నాయకులు దేవరకొండ శంకర్,సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఏ నబి,టిడిపి పట్టణ అధ్యక్షులు ముద్రగడ వంశీ,తుడుందెబ్బ జాతీయ నాయకులు రమణాల లక్ష్మయ్య,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకిస్తూ ఆదివారం ఇల్లెందులో ప్రదర్శన చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. చత్తీస్గఢ్ లో5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను ఆదానీ, అంబానీలకు,కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకు రాజ్యాంగ విరుద్ధంగా ఆదివాసి చట్టాలను ఉల్లంఘించి బలవంతంగా ఆదివాసీలను ఖాళీ చేయించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను, మావోయిస్టులను హత్య చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కర్రెగుట్టలో కాల్పులను విరమించాలని,సైన్యాన్ని వెనక్కు రప్పించాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు.ఇల్లందులో ఈనెల 13న అఖిల పక్షాలు, ఆదివాసి సంఘాలు నిర్వహించే ప్రదర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ(ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో న్యూడెమోక్రసీ నాయకులు కొక్కు సారంగపాణి, డి. ప్రసాద్, కల్తీ వెంకటేశ్వర్లు, పూనెం రంగయ్య, ఎట్టి నరసింహారావు, రావూరి ఉపేందర్ రావు, మేకల వినోద్, ఏఐటిఎఫ్ జిల్లా కన్వీనర్ మోకాళ్ళ రమేష్, సిపిఐ పట్టణకార్యదర్శి బంధం నాగయ్య, సిపిఎం మండల నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు దుగ్గారపు వీరభద్రం, జిల్లా కార్యదర్శి సనప రామారావు, జిల్లా నాయకులు వట్టం కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను వంద శాతం నెరవేరుస్తా





**జిల్లాలో 3వేల సభ్యత్వాలే లక్ష్యంగా పనిచేస్తా**

**భద్రాచలంలో అత్యధిక సభ్యత్వాలు కావాలి**

**వైశ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నా**

**ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్**

**సంఘం బలోపేతానికి పలు సూచనలు చేసిన దారా రమేష్**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** ఎన్నికల హామీల్లో భాగంగా ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటకు వంద శాతం నెరవేరుస్తానని, సంఘం శాశ్వత భవనానికి అతి త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం వైశ్య పెద్దల సలహాలు సూచనలతో ముందుకెళు_న్నామని, జిల్లాలో 3వేల సభ్యత్వాలే లక్ష్యంగా పనిచేస్తున్నామని, శ్రీరాముని నడయాడిన భద్రాచలంలో అత్యధిక సభ్యత్వాలు కావాలని, వైశ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ అన్నారు. జిల్లాలో అన్ని మండలాల పర్యనలో భాగంగా ఆదివారం భద్రాచలంలో పర్యటించారు. అనంతరం అన్నమయ్య రెసిడెన్సీలో ఆర్యవైశ్య మహాసభ భద్రాచలం నియోజకవర్గం చైర్మన్ కురిచేటి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దారా రమేష్ మాట్లాడుతూ జిల్లాలో సంఘం బలోపేతానికి శక్తి వంఛన లేకుండా కృషి చేస్తున్నామని, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని పూర్తి చేశామన్నారు. సంఘం శాశ్వత భవన నిర్మాణానికి పొలిటికల్ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు సొంత స్థలం వితరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆ స్థలంలో పెద్దల సలహాలతో అందరికీ అందుబాటులో ఉండేలా భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. భద్రాచలంలో సభత్వాలు ప్రస్తుతం 600 ఉన్నాయని, వాటిని మరింత పెంచాలని కోరారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం పది సభ్యత్వాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని, దీంతోపాటు రూ.1లక్ష గ్రూప్ ఇన్సూరెన్స్ అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండేలా ప్రత్యేక కార్యచరణతో అడుగులు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ యెలుగూరి నగేష్, పొలిటికల్ జిల్లా చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్లు ఉడత రమేష్, పసుమర్తి శ్రీనివాస్, తల్లాడ ఉపేందర్, భద్రాచలం నియోజకవర్గం చైర్మన్ కురిచేటి శ్రీనివాస్, సభ్యులు పద్మనాభం శ్రీనివాస్, చవ్వా జయ శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి బసవయ్య, ఇల్లందు నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షులు నరేంద్రుల అనుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి పనలకు అందరూ సహకరించాలి : ముత్యాల విశ్వనాథం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంజూరు చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పైప్ లైన్, వాటర్ ట్యాంక్ లు తదితర అభివృద్ధి పనులను సక్రమంగా వినియోగించి నాణ్యతతో నిర్మించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. ఆదివారం గ్రామాలలో నిర్మాణం చేపట్టిన, ఇంకా నిర్మాణం చేయాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు దంతెల బోర, దంతెలబోర ఎస్సీ కాలనీ, సంగం ,ఒడ్డుగూడెం, నారాయణరావుపేట, నాగారం, జగన్నాథపురం, బసవతార కాలనీ, సోముల గూడెం, లక్ష్మీదేవి పల్లి, రేగుల గూడెం, తుమ్మలగూడెం, ఉలవనూరు, మందెరికలపాడు, మొండి కట్ట ,కిన్నెరసాని, యానం బైలు, పునుకుల, పుల్లాయి గూడెం, ప్రభాత్ నగర్, పాండురంగాపురం, సూరారం తదితర గ్రామాల్లో సిపిఐ నేతలు సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించి ఇంకా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేనిఅనునిత్యం ప్రజల కోసం అలుపెరుగని కృషి చేస్తూ కొత్తగూడెం నియోజకవర్గానికి ఎక్కువ నిధులను రాబట్టి గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి కామ్రేడ్ వీసంశెట్టి పూర్ణచందర్రావు, నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సురేష్ బాబు తోటమళ్లకు" కవిరత్న జాతీయ పురష్కారం



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)–** భద్రాచలం పట్టణానికి చెందిన ఫీజికల్ సైన్స్ స్కూలు అసిస్టెంట్ ఉపాధ్యాయుడు ,ప్రముఖ కవి సురేష్ బాబు తోటమళ్లకు "కవిరత్న " జాతీయ పురష్కారం లభించింది. ఈనెల మే 10 ,11 తేదీలలో ఏలూరులో జరిగిన శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ సాహితీ సంబరాలలో సురేష్ బాబు తన కవితా గళం వినిపించారు. ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ ,శ్రీశ్రీ కళావేదిక సీఈఓ కత్తిమండ ప్రతాప్‌లు ఈ సందర్భంగా సురేషుబాబుకు కవిరత్న జాతీయ స్థాయి పురష్కారాన్నిజ్ఞాపిక అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రపంచ స్థాయిలో భద్రాద్రి ఖ్యాతిని చాటిన సురేష్ బాబు తోటమళ్ళను చర్ల మండల విద్యాధికారి ,తేగడ హై స్కూలు ప్రధానోపాధాయ్యుడు పీవీ రమణ అభినందించారు .ఇప్పటికే పలు పురష్కారాలు పొందిన సురేష్ బాబు ఇటీవల ప్రకటించిన పది ఫలితాలలో సైన్స్ సబ్జక్ట్ లో నూరు శాతం ఫలితాలు సాధించారు.

# చిన్న శెట్టి వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలోని మాజీ ఉప సర్పంచ్, కాపు సంఘం నాయకులు చిన్న శెట్టి సత్యనారాయణ విజయలక్ష్మి దంపతుల కుమారుడు శశిధర్ శ్రావణి సంధ్య వివాహ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు విచ్చేసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివాహ వేడుకలో పాల్గొన్న జలగం వెంకటరావు ను ఆయన అభిమానులు కలిసి కాసేపు ఆయనతో ముచ్చటించారు. ఈ క్రమంలోనే ఆయన అభిమానుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చలికాని సూరిబాబు, జలగం వాసు బాబు,కోటగిరి రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ధారా యుగంధర్,రావుల శ్రీనివాసరావు, చీకటి మురళి, బుగ్గపాడు ప్రసాద్,మీసాల సూరిబాబు,గట్ల వెంకటేశ్వరరావు, చిన్న శెట్టి యుగంధర్, మహాదేవ నరసింహాచారి, బోయిన రామకృష్ణ, పగడాల గోపి, పాస్టర్ దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భానోత్ వారి పెళ్లి వేడుకల్లో కడకంచి పద్మావతి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ ల నివాస గృహమైన టేకులపల్లి మండలం దాసు తండా లో ఆదివారం జరిగిన పెళ్లి వేడుకల్లో స్థానిక 13 వ వార్డు మాజీ కౌన్సిలర్ కడకంచి పద్మ ఆమె కుమారుడు కడకంచి వీరస్వామి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు కవిత ను కలిశారు.

# ఆదివాసీ యువతికి ఓయూ నుంచి డాక్టరేట్



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలానికి చెందిన ఈసం జ్యోతిర్మయికి ఉస్మానియా యూనివ ర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. భౌతిక శాస్త్రంలో ఆమె సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథానికి గురువారం డాక్టరేట్ ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కుమార్తె అనురాధ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పీహె చీ (ఆర్ట్స్) పూర్తి చేసిన మొదటి ఆదివాసీ మహిళ కాగా, భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన ఆదివాసీగా జ్యోతిర్మయి రికార్డు సృ ష్టించారు. ఆమె తండ్రి అనంతయ్య భద్రాచలం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తుండగా, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కుంచం సైదులు వివాహానికి హాజరైన మంత్రి పొంగులేటి

### పాల్గొన్న కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి నాయకులు



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5లో విధులు నిర్వహిస్తున్న క్లర్క్ సైదులు వివాహం తల్లాడ మండలం మల్లారం గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ వివాహానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ వారి మిత్ర బృందంతో కలసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బుటిక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య డేవిడ్ రాజు, నాగేశ్వరావు, నాగార్జున, రాంబాబు,జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో మదర్స్ డే సందర్భంగా జంజర్ల కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలిని, మొదటి గురువని పేర్కొన్నారు. మాతృశక్తి లేనిదే సమాజం లేదని, మహిళా శక్తి లేకుండా దేశ అభివృద్ధి జరగదని, తల్లుల అభివృద్ధే కుటుంబాల అభివృద్ధి, అదే దేశ అభి వృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కనిపెంచిన తల్లిదండ్రులు మరువవద్దని, వారిని కడదాకా కంటికిరెప్పలా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మి, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటలో గెలుపోటములు సహజం

### కాపు సీతాలక్ష్మి, కాపు కృష్ణ






**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ స్థానిక ప్రకాశం స్టేడియంలో శ్రీ శ్రీ ఎన్ అండ్ ఆర్ ఫామ్ ల్యాండ్స్ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన నుండి నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం జరిగిన మొదటి సెమీఫైనల్ పోటీలను కొత్తగూడెం మున్సిపాలిటీ తాజా మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి,టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ కార్యదర్శి కాపుకృష్ణ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు క్రికెట్ ఆడటం వల్ల ఆహ్లాదము ఆరోగ్యం స్నేహం పెంపొందుతాయన్నారు. ఆటలో గెలుపోటములు సహజమని అందరం ఐకమత్యంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట భాస్కర్, మహేష్,అభిషేక్, విశ్వనాథ్,తేజ్,దీపు, యశ్వంత్, ఆసిఫ్, చరణ్,సురేష్, రఫీ, రమేష్,విజయ్, నిశాంత్, సుధీర్, షణ్ముఖ, నాగరాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న దేశ వ్యాప్త సమ్మెను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విజయవంతం చేయండి

### అఖిల పక్ష కార్మిక సంఘాలు పిలుపు




**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో మోడి ప్రభుత్వం విఫలమైందని, సమస్యలు పరిష్కరించాలని దేశంలోని పది కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 20 న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విజయవంతం చెయ్యాలని ఐఎన్ టియూసి కన్వీనర్ షేక్ అబ్దుల్ జలీల్, సీఐటీయూ నాయకులు దొడ్డ రవి పిలుపునిచ్చారు. కేంద్ర, ప్రాంతీయ కార్మిక సంఘాల సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ పిలుపులో భాగంగా ఆదివారం పాల్వంచ కేటీపీయస్ కాలనీ, 327 యూనియన్, ఐఎన్ టియూసి కార్యాలయంలో కన్వీనర్ జలీల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అమలు పరుస్తూ 44 లేబర్ కోడ్ లను 4 కోడ్ లుగా అమలు చేస్తూ కార్మికులు శ్రమను ఎక్కువ పని గంటల రూపంలో దోచుకుంటున్నారని విమర్శించారు. ఉపాధి కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలను ప్రైవేట్ పరం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తుందని దుయ్యబట్టారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తుంగలో త్రొక్కి శ్రామికులు నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్త జాతియ సమ్మెలో భాగంగా ఈనెల 20 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నిర్వహించే సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ 26వేలు అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేట్ పరం నిలిపివేయాలని, ఎన్ పిఎస్ స్థానంలో ఓపిఎస్‌ను అమలు చేయాలని సమ్మె నిర్వహిస్తున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జెన్కో ఐఎన్ టియూసి సెక్రటరీ మజీద్, కేటీపీయస్, 1104 యూనియన్ జెన్కో అధ్యక్షుడు కేశబోయిన కోటేశ్వరరావు, రిజీనల్ సెక్రటరీ రాజేందర్, 1535 యూనియన్ రీజినల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సీఐటీయూ నుండి నర్సింహారావు, సత్య, బీపీఎల్ ఐఎన్ టియూసి నాయకులు పిచ్చి రెడ్డి, గోనే రామారావు, నవభారత్ ఐఎన్ టియూసి నాయకులు ఖాజామియా, ఐఎన్ టియూసి పాల్వంచ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బాలు నాయక్, శనగ రామచందర్ రావు, ఇల్లందు సింగరేణి ఐఎన్ టియూసి నాయకులు మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు





### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన సోంపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి పక్కా భవనం నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతోనే ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజక వర్గానికి మొదట విడతగా 3500 ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు. అన్ని మండలాల్లో అర్హులైన పేదవారిని గుర్తించడం జరిగిందన్నారు. సోంపల్లి గ్రామంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదవారికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎవరు కూడా అధైర్య పడొద్దు అని తెలిపారు. సోంపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం బోరెం సంపత్ కుమార్ ఇంటికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డిగారు, లక్ష్మీపురం మోరంపల్లి బంజర్ మాజీ ఉప సర్పంచ్‌లు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇండికా రమేష్, కైపు శ్రీనివాసరెడ్డి, భజన ప్రసాద్, నస్కూరి క్రాంతి కుమార్, కనుక మోహన్ రావు, పండగ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎప్ సెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ప్రభంజనం




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** ఏప్ సెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి రాష్ట్రస్థాయి లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఆదివారం ప్రకటించిన ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎంపీసీ విభాగం లో గుడుమసు జ్యోత్స్న ప్రియ (2524ఈ 06237) 5955 ర్యాంక్, మొహమ్మద్ సన తబస్సుమ్ (2525జే 01028) 7283 ర్యాంకు, దాట్ల దివ్య దర్శిని (2522జీ 03005) 10067 ర్యాంక్ కవురు జాహ్నవి 2526హెచ్ 05173) 12976 ర్యాంక్, బాజీ మోక్షిత (2521హెచ్ 05090) 14998 ర్యాంక్, తలబత్తుల ఎస్ ఎస్ హెచ్ వంశీ ధర్ (2522కే 02051) 15908 ర్యాంక్ సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. అదేవిధంగా బైపీసీ విభాగం లో ఒంటెద్దు గ్లోరీ (2511హెచ్ 06440) 8994 ర్యాంకు, కుంజా సాయి పూజిత (2511హెచ్ 01067) 12673, దాసరి స్రావిక(2513జే 01104) 17611 ర్యాంక్ సాధించి సత్తా చాటారు. గత నెలలో ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ సంస్థలు ఎంసెట్లో కూడా ఉత్తమ ప్రతిభను కనపరిచి ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో డైరెక్టర్లు మాగంటి రమేష్ బాబు మాగంటి శ్రీనివాస వర ప్రసాద్ బాబులు మెమెంటో ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యార్థులు 60 మందికి పైగా ఎంసెట్‌లో అర్హతను సాధించారని తెలిపారు. అదేవిధంగా ఇంటర్లోను, ఎంసెట్,మెయిన్స్ లోను ఉత్తమ ప్రతిభను కనబరిచారన్నారు. ఈ విజయానికి కారుకులైన విద్యార్థుల తల్లితండ్రులు ఉపాధ్యాయ సిబ్బందిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీర్ తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 12 మే 2025

# బిగ్ టీవీ, ఎల్వీఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతం





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో బిగ్ టీవీ, ఎల్ వి ఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం విజయవంతంగా జరిగింది. ఈ ఈ కార్యక్రమానికి అశ్వరావ ుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో పేద ప్రజల కోసం బిగ్ టీవీ, ఎల్వీఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ క్రమంలోనే వైద్య శిబిర నిర్వాహకులను ఆయన అభినందించారు సకాలంలోనే వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలు పాటిస్తే రోగాల బారి నుండి బయటపడవచ్చునని ఆయన అన్నారు. ఈ శిబిరంలో ఉచిత పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం బిగ్ టీవీ ఛానల్ రిపోర్టర్ వినోద్ ఎమ్మెల్యే జారెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుత రావు, ఉద్యమ నేత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లికొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ రాములు ప్రసాద్, తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరాముల శ్రీను జయంతి వేడుకలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆదివారం శ్రీరాముల శ్రీను జయంతి వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహి ంచారు. ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో జ్ఞాపకా లను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జంగాల శ్రీనివాసరావు, చల్లా రమేష్, దోసపాటి రాంబాబు, పానుగంటి రాఘవులు, దుబాకుల రాము, నీలం సురేష్, రుంజ శ్రీను, పరాకుశం రాజా, ఇనపనూరి రాంబాబు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం భారజల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్







అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలో అమ్మగారి పెల్లి ప్రాంతంలో గల హెవీ వాటర్ ప్లాంట్ లో మాకు డ్రిల్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఏదైనా అత్యవసర సమయంలో, ఆకస్మిక దాడి జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సందర్భానుసారంగా రక్షణ కొరకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి తెలియపరుస్తూ ఈ మాక్ డ్రిల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీ రవీందర్ రెడ్డి వెల్లడించారు. భారజల కేంద్రంలో ఉద్యోగులు పనిచేసే చోట, కాలనీలో నివసించే వారి కుటుంబాలు అత్యవసర సమయంలో అలారం సిస్టంను వినియోగించి నప్పుడు పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ కమాండెంట్ అమిత్ కుమార్ ఎస్డిపిఓ మణుగూరు రవీంద్ర రెడ్డి , అశ్వాపురం సిఐ జి అశోక్, ఎస్ఐ మధు ప్రసాద్, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, అశ్వాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదు

**–వాహనదారులకు అవగాహన కల్పించిన సీఐ.**



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)– ప్రతి ఒక్కరూ హెల్మెట్ తో పాటు, ఆర్ సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ వాహనాలు నడపటానికి కావలసిన అన్ని పత్రా లను కలిగి ఉండాలని మణుగూరు ఇంచార్జ్ సిఐ వేల్పుల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం మణుగూరు పట్టణ సమీపంలో అర్బన్ పార్క్ వద్ద విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ వాహన తనిఖీల్లో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సుమారు 30 మంది వాహనదారులకు హెల్మెట్ లేకపోవడంతో జరిగే అనర్థాలు, నష్టాలు, పరిణామాలపై ఆయన క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. వాహనదారుడు హెల్మెట్ లేకపోవ దం వల్ల ప్రమాదాలకు గురై ప్రతిరోజు వాహన ప్రమాదాలలో మరణా లు సంభవించడం, అంతేకాకుండా కాళ్లు చేతులు కోల్పోయి అంగ వికలాంగులుగా ఉండటం ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నా యని అదేవిధంగా ఆర్థికంగా నష్టపోతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పి సిబ్బంది , కానిస్టేబుల్ సారయ్య, రైటర్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలోని మీటర్ రీడింగ్

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు వినతి పత్రం



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్: ఖమ్మం రూరల్, ఖమ్మం తెలంగాణ జనసమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వచ్చినటువంటి తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు కలిసి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలోని మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందించారు . తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2000 మంది మీటర్ రీడింగ్ కార్మికులు పనిచేస్తున్నారని , ప్రభుత్వ సంస్థ అయిన విద్యుత్ సంస్థల్లో దాదాపు 23 సంవత్సరాల నుండి మీటర్ రీడింగ్ తీసే పనిని చేస్తూ సంస్థకు ఆదాయాన్ని సమకూరుస్తూ , అత్యంత ముఖ్యమైన విధులు నిర్వహించడం జరుగుతుందని , సంవత్సరాలుగా సదరు సంస్థలు మా సేవలను వినియోగించుకుంటున్నాయి కానీ మాకు తగిన న్యాయం చేయడం లేదని , తెలంగాణ రాష్ట్రం వస్తే మా జీవితాలు బాగుపడతాయని , తెలంగాణా రాష్ట్రం కోసం అన్ని సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు అన్ని రకాల ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని , గత ముఖ్యమంత్రి కి ఎన్నిసార్లు విన్నవించినా మా సమస్యలను ఏ మాత్రం ఖాతరు చేయలేదని , తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తూ బంగారు తెలంగాణాను సాధించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని , కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉండి ఎంఎల్సీగా ఉన్న తమరు మా యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని భావిస్తున్నామని అన్నారు . పీసురేటు విధానం రద్దు చేయాలి , నెలవారీ పని దినాలు కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలి , ఈపీఎఫ్ , ఈఎస్ఐ లతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి మా 2000 కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో టిజిఎస్ పి డి సి ఎల్ అధ్యక్షులు వెలిచేటి రాజా , రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి వీరయ్య , నాగేశ్వరరావు , అనిల్ , మల్లేశ్వరరావు , వంశీ , నాగార్జున , బాలు , నరేష్ , నవీన్ , మధు తదితరులు పాల్గొన్నారు .

# చల్లా నరేందర్ రెడ్డి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్





ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం నగర కాంగ్రెస్ నా యకులు చల్లా రామకృష్ణ రెడ్డి సోదరుడు చల్లా నరేం దర్ రెడ్డి ముస్తఫా నగర్ లో అత్యాధునిక హంగులతో నూతనంగా గృహాన్ని నిర్మిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన గృహ ప్రవేశ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చల్లా నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. అనంతరం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.

# అత్త, కోడలు ఆత్మహత్యాయత్నం

## - చికిత్స పొందుతూ అత్త మృతి

**పెనుబల్లి -సూర్య మేజర్ న్యూస్**

పెనుబల్లి మండలం పాత అగ్రహారంగ్రామంలో విషాదం నెలకొంది. పొట్రూ రాధమ్మ, కుమారుడు పోట్రు పుల్లయ్య,కోడలు సుప్రియ లు పెనుబల్లి మండలం పాత అగ్రహారం గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందినవారు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెంది ఈనెల ఏడవ తేదీన పొట్రూ రాధమ్మ, కోడలు సుప్రియ ఆత్మహత్యకు పాల్పడ్డారు. తిరువూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పోటు రాజమ్మ చికిత్స పొందుతూ 10 వ తేది రాత్రి మృతి చెందగా కోడలు సుప్రియకు ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనపై విఎం బంజర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదుతో ఎస్ ఐ కె. వెంకటేష్ దర్యాప్తు చేపట్టారు.

# వృద్ధుల పైకి దూసుకెళ్లిన కారు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్...**



సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇంటి బయట కూర్చున్న ఇద్దరు వృద్ధులను కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో తాటి వీరమ్మ (65), గడ్డం చెన్నప్ప (70) అనే ఇద్దరు వృద్ధులకు తీవ్ర గాయాలు అయ్యాయి.చెన్నప్పకు రెండు కాళ్ళు విరగ్గా వీరమ్మ కు గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరు వృద్ధులను హుటాహుటిన హాస్పటల్ కు తరలించారు. భద్రాచలం నుండి నూతన దంపతులతో కారు లింగగూడెం వెళ్తుండగా డ్రైవర్ నిద్రమత్తుతో ఒక్కసారిగా కార్ రోడ్ పక్కకు దూసుకెళ్లి ఇంటి ముందు కూర్చున్న వృద్ధులను ఢీ కొట్టినట్లుగా స్థానికులు వివరించారు.

# గంగమ్మ జాతరను జయప్రదం చేయండి

## - జాల శ్రీను యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



మద్దులపల్లి గ్రామంలో మూడు రోజులపాటు జరగనున్న గంగమ్మ జాతర పండుగ 18 తారీఖున సాయంత్రం గంపలు వెళ్లడం జరుగుతుంది 19 తారీకున బోనాలు చెల్లించడం జరుగు తుంది 20 తారీకున వరద పాయసం కార్యక్రమం జరుగును గంగమ్మ జాతర యాదవుల వారి కులదైవం అయిన గంగమ్మ తల్లిని నిత్యం పూజిస్తుంటారు గంగమ్మ తల్లిని శక్తివంతమైన గ్రామ దేవతగా భావిస్తారు అమ్మవారిని చాలా మంది భక్తులు దర్శించుకుంటారు గంగ మ్మ తల్లి దర్శించుకున్న వారి కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు గంగమ్మ తల్లి తమను చల్లగా కాపాడాలని కోరుకుంటూ ప్రజలు ఈ జాతర చేస్తున్నారు జాతర వస్తే ఎవరైనా ఏం చేస్తారు అమ్మవార్లకు అత్యంత భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకొని పిండివంటలు వండుకొని పిల్ల పాపలు బంధువులతో కలిసి సరదాగా గడుపుతారు ఈ జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగ వైభవంగా జరిగే జాతరలో మూడు రోజులు పాటు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా గ్రామంలోని యువత యువకులు మహిళలు కోలాటం ఆడుతారు. యాదవ్ కులం పెద్ద గొల్ల కాత్రాల రాంబాబు సారగొల్ల గడ్డం వీరన్న గంగా భవాని యాదవ కమిటీ తరఫున ప్రతి ఒక్కరు ఇదే ఆహ్వానంగా భావించి పెద్ద ఎత్తున పాల్గొని సమిష్టంగా ఈ జాతరను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాము.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో వీల్స్ ఫర్ వింగ్స్ కార్యక్రమం







**సూర్యప్రతినిధి ఖమ్మం**






ఖమ్మం జిల్లా అటవీ అధికారుల ఆధ్వర్యంలో వీల్స్ ఫర్ వింగ్స్ పేరుతో సైకిల్ రైడింగ్ ఆదివారం నిర్వహించబడింది. ఈ రైడింగ్ ఉదయం 7:00 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్‌బండ్ నుండి ప్రారంభమై, వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు మొత్తం 10 కిలోమీటర్లు) సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ పాల్గొన్నారు. అలాగే ఎఫ్ డి ఓ మంజుల ఖమ్మం ఎఫ్ఆర్ఓ నాగేశ్వరరావు , ఖమ్మం రేంజ్, డివిజన్ సిబ్బంది, డాక్టర్లు, ఎమ్మార్వోలు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, పర్యావరణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ రైడింగ్ లో " వేసవి కాలంలో పక్షులకు నీటిని అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో నిర్వహించబడింది. అలాగే సేవ్ ఫారెస్ట్- సేవ్ నేషన్, సేవ్ వాటర్ - సేవ్ ప్లాంట్ వంటి పర్యా వరణ సంబంధిత సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయబడింది. సైకిల్ రైడర్స్ స్వయంగా మట్టి గిన్నెలు కొనుగోలు చేసి, వాటిని పక్షులకు నీరు అందించేందుకు అటవీశాఖ సిబ్బందికి అందజేశారు. పాల్గొన్న ప్రతి సైకిల్ రైడర్‌కు ప్రశంసాపత్రాలు (సర్టిఫికెట్లు) అందజేయబడ్డాయి. అంతేకాకుండా, ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల కోసం వన విజ్ఞాన సమ్మర్ క్యాంప్ మే 6 నుండి 11 వరకు నిర్వహించబడింది. ఈ క్యాంపులో ట్రెక్కింగ్, మొక్కల పెంపకం, పర్యావరణ అవగాహన, సైక్లింగ్, యోగా వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. క్యాంప్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్లు కూడా అందజేయబడ్డాయి.

# సబ్ స్టేషన్ భూ నిర్వాసితులతో అధికారుల చర్చలు

## -పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వాలి- నిర్వాసితులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే 11)మండలం భాగ్యనగర్ తండా సబ్ స్టేషన్ భూ నిర్వాసితులతో విద్యుత్ అధికారులు ఆదివారం కొత్త లింగాల సబ్ స్టేషన్ లో చర్చలు జరిపారు. చర్చలలో విద్యుత్ డీఈ రామారావు, ఏడీఏ ఆనంద్ నిర్వాసితులు లాకావత్ లక్ష్మీ,వాంకుడోత్ కళ్యాణ్,మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్,మాజీ సర్పంచ్ ఇస్లావత్ బన్సీలాల్ లు పాల్గొన్నారు. సబ్ స్టేషన్ కప స్థలం ఇచ్చిన నిర్వాసితునికి ఆపరేటర్ పోస్టు ఇవ్వటానికి సుముఖంగానే ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి ఫైలు సీఎండీ దగ్గర ఉందని, ఆపరేటర్ పోస్ట్ కు ఒప్పుకుంటే వెంటనే నియామకపు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని అధికారులు నిర్వాసితులకు గ్రామ పెద్దలకు వివరించారు.సబ్ స్టేషన్ నిర్మాణం సమయంలో కూడా ఆపరేటర్ పోస్ట్ ఇస్తామని చెప్పిన దానికి అనుగుణంగానే పోస్ట్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. భాగ్యనగర్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా కు ఆటంకం లేకుండా చేయాలని దీనివల్ల ఎనిమిది గ్రామాల ప్రజలు వోల్టేజీతో ఇబ్బంది పడుతున్నారని అధికారులు వివరించారు.

**పర్మినెంట్ పోస్ట్ ఇవ్వాలి**

సబ్ స్టేషన్ కు 14 గుంటల విలువైన భూమిని ఇచ్చామని, తమకు పరిహారంతో పాటు ఉద్యోగం ఇస్తానని అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారని నిర్వాసితులు తెలిపారు. ఇప్పటివరకు పరిహారం కానీ ఉద్యోగం కానీ ఇవ్వకుండా తాత్సర్యం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు విద్యుత్ శాఖలో పర్మినెంట్ పోస్టు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీంతో చర్చలు సఫలీకృతం కాలేదు ఈ చర్చలలో కారేపల్లి క్రాస్ రోడ్, కొత్తలింగాల సబ్ స్టేషన్ ఏఈలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు కామేపల్లి ఎస్సై గ్రామ పెద్దలు ఆలోత్ మోహన్, భూక్య యుగంధర్ లు పాల్గొన్నారు

# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**



కుటుంబ కలహాలతో మండలపరిధిలో ని మాటూరు గ్రామానికి చెందిన మానుకొండ తిరుపతమ్మ (30) భర్త శ్రీనివాసరావు (నివాసం తిరువూరు) ఆదివారం పుట్టింట్లో ఉరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసుల కథనం మేరకు మానుకొండ తిరుపతమ్మకు (30) ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వాస్తవ్యులు మానుకొండ శ్రీనివా సరావు తో వివాహం జరిగింది. వివాహానంతరం కొంతకాలం కలిసి జీవించినారు. భార్యాభర్తల మధ్య వివాదాల కారణంగా కొంతకాల ంగా తిరుపతమ్మ తన పుట్టిల్లు అయిన మధిర మండలం మాటూరులో ఉంటున్నది. ఇరు వర్గాల కుటుంబ సభ్యులు పెద్దమనుషుల సమక్షంలో ఆదివారం నాడు మాట్లాడి భార్యాభర్తలు ఇద్దరినీ ఒకటిగా చేయాలని చూస్తుండగా ఈలోపే క్షణికావేశంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.

# బొడ్రాయి మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ లు పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలోని గుర్వాయిగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన రామాలయం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి, నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు చైర్మన్ బాగం నీరజ, కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# వ్యాయామం.. ఏ ఆరోగ్యం...

**-అప్పట్లో 65, ఫిట్నెస్ తో 85..., -స్లామ్ లైఫ్ స్టైల్ అండ్ ఫిట్నెస్ స్టూడియో ప్రథమ వార్షికోత్సవ వేడుకలో పాపులర్ చానల్ ఎండీ సయ్యద్ సాదిక్ అలి, ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల. విజేత...**







**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరికి వ్యాయామం తప్పనిసరి అని,పాపులర్ ఛానల్ ఎండి, %ద% రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి, ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణ అధికారిణి వేల్పుల విజేత అన్నారు.. ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్లామ్ లైఫ్ స్టైల్ అండ్ ఫిట్నెస్ స్టూడియో ప్రథమ వార్షికోత్సవ వేడుక లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు..గత 20 ఏండ్ల క్రితం భారతదేశ పౌరుల సగటు వయసు 55 నుంచి 65 ఏండ్ల పరిమితి ఉండేదని 2025 నాటికి 75 నుంచి 85 ఏండ్ల వరకు పరిమితికి పెరిగిందన్నారు.. రాబోయే కాలంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు దృష్టి పెడుతూ... ఆర్గానిక్ ఫుడ్స్ తో ఫిట్నెస్ కోసం ట్రైనర్ సలహాలతో ప్రతినిత్యం వ్యాయామం పాటిస్తే జపాన్ దేశ పౌరుల కంటే 100 ఏండ్లు దాటి ఆరోగ్యంగా మన భారతావనిలో జీవించే అవకాశం ఉందన్నారు.. వ్యాయామంలో భాగంగానే వాకింగ్, జాగింగ్ లు, శరీర సౌష్టవం కోసం జిమ్ లు ఉన్నాయని వారన్నారు.ఆరోగ్యవంతంగా జీవించాలంటే ఫిట్నెస్ తప్పనిసరి అని అందుకు ఖమ్మం నగర ప్రజానీకం స్లామ్ లైఫ్ స్టైల్ ఫిట్నెస్ స్టూడియో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత 3 దశాబ్దాలుగా వెంకటేశ్వర్లు, మాధవి లు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతోనే అనేక సంస్థలను నెలకొలుపుతున్నా రన్నారు.. లైఫ్ స్టైల్ అండ్ ఫిట్నెస్ స్టూడియో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు మాస్టర్ ఫ్రాంచైజీ వెంకటేశ్వర్లు మాధవి దంపతులకు రావడం సంతోష దాయమని వారన్నారు.. ఈసందర్భంగా వారిని ప్రత్యే కంగా అభినందించారు.. ప్రస్తుత యాంత్రిక జీవ నంలో మానసిక ఒత్తిడి, నిద్రలేమి సమస్యలతో ప్రతి వ్యక్తి కాస్త ఒత్తిడి లోనవుతున్నారని, స్ట్రెస్ నుంచి రిలీఫ్ కావాలంటే ఇప్పుడు ఖమ్మంలో కార్పొరేట్ స్థాయిలో స్లామ్ లైఫ్ స్టైల్ అండ్ ఫిట్నెస్ స్టూడియో ట్రైనర్స్ అందుబాటులో వుం డటం, మనందరి ఆరోగ్యాలను కాపాడేందుకు ఫ్రాంచైజీ అధినేతలు వెంకటేశ్వర్లు, మాధవిలకు వారు శుభాకాంక్షలు తెలిపారు.. స్లామ్ లైఫ్ స్టైల్ ఫిట్నెస్ స్టూడియోలో తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేసి వారిని ప్రోత్సహించారు. స్లామ్ లైఫ్ స్టైల్ ఫిట్నెస్ స్టూడి యో ఫ్రాంచైజీ వెంకటేశ్వర్లు , మాధవి ల సేవలు అభినందనీయమని వారన్నారు.. ఈకార్య క్రమంలోస్లామ్ సంస్థ ఏ జీ ఎం అర్జున్, ఫిట్నెస్ ఇన్ స్ట్రక్టర్ మనోజ్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, జర్నలిస్టు జానీపాషా తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి పొంగులేటికి సిపిఐ వినతి



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఖమ్మం రూరల్ మండల పర్యటనలో భాగంగా పెద్ద తండలో ఓ వివాహ వేడుకకు హాజరైన మంత్రిని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ , దండి రంగారావు మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఏదులాపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్న (ఏఐటియుసి) అనుబంధ సంఘం వర్కర్లకు ఎల్-1 లిస్టులో అర్హత వచ్చినప్పటికీ, అధికారులు క్యాన్సల్ చేసినట్లుగా తెలిపారు. కార్మికులుగా పనిచేస్తు న్నారే తప్ప వారంతా కడు నిరుపేదలని, ఎల్ -1లో వచ్చిన అర్హత ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి పరిశీలన చేస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు పొన్నెకంటి రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అనుముల నరేందర్ రెడ్డి సభ్యులు నారపాటి సునీత, ఆర్ నాగభూషణం, సిహెచ్ వెంకన్న, బి పిచ్చమ్మ, జి లక్ష్మి ,వి కళ్యాణి, బి ఉపేంద్ర , ఆర్ శ్రీశైలం ,వి రాంబాబు పాల్గొన్నారు.

## ఈఏపీసెట్‌లో పాగి శశాంకకు రాష్ట్రస్థాయి ర్యాంక్

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**



ఈఏపీసెట్ 2025లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మధిర కు చెందిన పాగి శశాంకకు రాష్ట్రస్థాయి ర్యాంక్ దక్కింది. మ్యాథ్స్=38.49 ఫిజిక్స్= 21.59 కెమిస్ట్రీ= 20.69 మార్కులు రాగా రాష్ట్రస్థాయిలో 2423 ర్యాంక్ సాధించినట్లు వారి తల్లిదండ్రులు ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామి, పార్వతి తెలిపారు. ఈఏపీసెట్ 2025లో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్థాయి ర్యాంకు సాధించినందుకు పలువురు అభినందించారు.

## అమరవీరులకు అశ్రు నివాళులు...

**ఆర్ . పి. వి. సంస్థ ఫౌండర్. సయ్యద్ సాదిక్ అలి దిగ్భ్రాంతి..**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన మురళీ నాయక్ బాల్యంలోనే దేశభక్తిని సొంతం చేసుకుని, భారత సైన్యంలో చేరి దేశానికి సేవలందించారని, దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మురళీ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ ల త్యాగం ముస్లిం మైనార్టీ, గిరిజన సమాజానికి చిరస్మరణీయంగా నిలుస్తుందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, ఫౌండర్, జాతీయ అధ్యక్షులు స య్యద్ సాదిక్ అలి అన్నారు.. ఆదివారం ఖమ్మం జిల్లా లోని సం స్థ జాతీయ కార్యాలయంలో భారత్, పాకిస్తాన్ యుద్ధ భీకర పోరులో అమరులైన వారికి అశ్రు నివాళులు అర్పిస్తున్నామని ఆ యన అన్నారు . దేశ రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన ఎస్ ఐ. ఇంతియాజ్, గిరిజన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల తమ కమిటీ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తుందన్నారు. పాక్ బలగాలు జరిపిన నిర్వీర్యమైన కాల్పుల్లో జమ్మూ కాశ్మీర్‌లో భారత జవాన్‌గా సేవలందిస్తున్న ఎస్ ఐ. ఇంతియాజ్ , మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన విషయం ప్రతి భారతీయుడి హృద యాన్ని తాకిందన్నారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేయడం యావత్ భారత సమాజం గర్వకారణంగా భావి స్తుందని ఆయన మీడియాకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పా లేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక 59వ డివిజన్ అధ్యక్షులు ఎస్ కే. జలీల్, గౌస్, హుస్సేన్, సోను తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎంపీ ఆర్ఆర్ఆర్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్ తో కలిసి పెనుబల్లి మండలంలో పర్యటించి పలు శుభకార్యాలకు హాజరయ్యారు. గూడెం గ్రామానికి చెందిన వేమిరెడ్డి లక్ష్మారెడ్డి సుభాషినిల కుమార్తె, కుమారుడు పంచ, పుష్పాలంకరణ వేడుకకు హాజరై చిరంజీవి పావని, లోహిత రెడ్డిలను ఆశీర్వదించారు. కుప్పెన కుంట్ల గ్రామానికి చెందిన గద్దె శ్రీనివాసరావు సుజాత కుమారుడు వివాహ వేడుకలకు హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర్లు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరావు, గూడూరు మాధవరెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, మాలోతు రాధాకృష్ణ, బొర్రా కోటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్,భూక్యా ప్రసాద్, దొంత మాధవరావు, వంకాయలపాటి పవన్ కుమార్, మేక తొట్టి కాంతయ్య, ఆళ్ల నరేంద్ర, చిలక బత్తుల చెన్నారావు, గోగినేని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసెట్ పరీక్షా ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం













**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
పరీక్షా ఫలితాలలో ఖమ్మం శ్రీచైతన్య విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగాలలో రాష్ట్ర స్థాయిలో 50లోపు, 100లోపు, 500 లోపు అత్యుత్తమ వరుస . వి. కుశాల్ (H.T.No.2521౹౹05157) 5 285 , వై.నిశాంత్ (H.T.No2525K02075) 5 615 ర్యాంకు వంటి టాప్ 222, 253, 301, 321, 334, 423, 491, 575, 653, 653, 855, 908, 968, వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించి విజయ కేతనం ఎగురవేశారు. అదే విధంగా స్టేట్ 100 లోపు 2 ర్యాంకులు, 500 లోపు 9 ర్యాంకులు, 1000లోపు 15 ర్యాంకులు, 2000లోపు 24 ర్యాంకులు, 5000లోపు 57 ర్యాంకులు, 10000లోపు 144 ర్యాంకులు సాధించి ఉత్తమ ఫలితాల ప్రభంజనం సృష్టించారు.వి. కుశాల్ (H.T.No2521H05157)-28వ ర్యాంకు, వై నిశాంత్ (H.T.No2525K02075)- స్టేట్61వ ర్యాంకు, డిదుర్గా గుజరి (H.T.No 2513H06166)-స్టేట్222వ ర్యాంకు, ఏ సాయి తేజ (H.T.No 2525K02147)-స్టేట్253వ ర్యాంకు, కె శివాని వాగ్దేవి (H.T.No 2511H06251)-స్టేట్ 301వ ర్యాంకు, బి రిషిత (H.T.No 2512 H06305)- స్టేట్ 321వ ర్యాంకు, జోష్న కుమార్(H.T.No2522K0 2032)- స్టేట్ 334వ ర్యాంకు, కె. సాయి విద్యా వర్షిత(H.T.No2512 A02061)-స్టేట్423వ ర్యాంకు, జి సాయి ప్రగతి (H.T.No2511K 01112)- స్టేట్491వ ర్యాంకు, కె హాసిని (H.T.No2511T0 1051)-స్టేట్575వ ర్యాంకు, V. PRANATHI (H.T.No2526K0 2049)- స్టేట్653వ ర్యాంకు, కే తేజస్విని (H.T.No2512K05101)-స్టేట్653వ ర్యాంకు, బి ఈశ్వర గుప్తా( H.T.No 2521౹౹02052)- స్టేట్ 855వ ర్యాంకు, యు వశిష్ఠ (H.T.N o2524E06039)- 98వ ర్యాంకు. మని శేషు (H.T.No 2522K0 3003)-స్టేట్ 968వ ర్యాంకు, డి శ్రీలేఖ (H.T.No251 3K06147) -స్టేట్ 1195వ ర్యాంకు, పి లింక రెడ్డి(H.T.No. 2526K01313)- స్టేట 1262వ ర్యాంకు, కే నిశాంత్ రెడ్డి(H.T.No2524K05027)- స్టేట 1394వ ర్యాంకు, ఎల్ మనోహార్ (H.T.No2513K06020)- స్టేట్ 1422వ ర్యాంకు, జి అక్షయ (H.T.No2513K06359)-స్టేట్ 1482వ ర్యాంకు, వంటి ర్యాంకులను సాధించి జిల్లా ఖ్యాతిని ఇనుమడిం పజేశారు. తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మారుతున్న పరీక్షా విధానలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసె తులనాత్మక విద్యాప్రణాళికతో పాటు రాష్ట్రంలోనే బెస్ట్ అనదగ్గ లెక్చరర్స్ విద్యాబోధనను అందిస్తూ, నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంచుతూ వారి performance ను ఎప్పటికప్పుడు సమీక్షించడం వల్లనే తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులను సునాయాసంగా సాధించ గలిగారని తెలిపారు.

# వెలాసిటి విద్యార్థుల ర్యాంకుల మోత...



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**
ఎపిసెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో యస్ డి. 3426 కె. గోపినాథ్ 4031, యం. అభిషేక్ 5216, బి. గౌతమ్ 6410, 1. ?? 7981, 3. 88 9035, 1.6 10123, జి.70212018, బి. శ్రావణి 13288, కె.రవికుమార్ 14572, యండి, అఖిబ్ ఇషాన్ 17172, 2 18177, 9. 19236, 2.2, 20176 అదేవిధంగా అగ్రికల్చర్. ఫార్మసి విభాగంలో డి. జోష్ణ 10236, యం. సుబ్బలక్ష్మి 15550, కె. నిర్మల 16376 వంటి అత్యుత్తమ ర్యాంకులతో పాటు యాభై వేల లోపు ర్యాంకులు సాధించిన మా విద్యార్థుల సంఖ్య 62 మంది, అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళ్ళాశాల చైర్మన్ ది ప్రిన్సిపల్ శెట్టి లక్ష్మణ్ రావు, కరస్పాండెంట్ ఇ. రవి, అకడమిక్ డీన్ యండి, యావజ్ మరియు అధ్యాపకబృందం అభినందించారు.

# శ్రీ వెంకటసాయినగర్లో ఘనంగా గ్రామ దేవతల ప్రతిష్ట...

**-కుల,మతాలకతీతంగా ఐక్యతను చాటుకున్న కాలనీవాసులు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి మే11) మండలంలోని శ్రీ వెంకట సాయి నగర్ లో గ్రామదేవతలైన బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి,తో పాటు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.వేద పండితులు నోముల ఆదినారాయణ, అక్కినపల్లి సంపత్ ఆచార్యులు, చింతోజు బ్రహ్మచారి, వెంకటస్వామి, వారి శిష్య బృందం చే... మంత్రోచ్చారణ నడుమ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సాంస్కృతిక నృత్యాలు చేస్తూ,పాటలు పాడుతూ భక్తి పారవశ్యాన్ని ప్రదర్శించారు. కుల మతాలకు అతీతంగా కాలివాసులు అందరూ చందాలు వేసుకొని దేవుడి కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవత విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంతో వెంకట సాయినగర్ లో పండుగ వాతావరణం సంతరించుకుంది.ప్రతిష్ట కార్యక్రమం అనంతరం కాలనీలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం గ్రామదేవ తలకు బోనాల సమర్పణ కార్యక్రమం ఉంటుందని.. శ్రీ వెంకట సాయి నగర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చాందావత్ లక్ష్మణ్, ఈసం భాస్కర్ లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాంబాబు,నాగేశ్వరరావు, రామారావు, దుర్గయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఐ డొనేషన్ సర్టిఫికెట్ అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్:**
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తారీఖున కీర్తిశేషులు సంక్రాంతి మధుసూదన్ రావు కుటుంబ సభ్యులు సహకారంతో మధుసూదన్ రావు నేత్రాలను ఐ డొనేషన్ ఖమ్మం నేత్ర నిధికి అందించారు ఈరోజు లాలాపురం గ్రామంలో మధుసూదన్ రావు స్తూపం ఆవిష్కరణ సంస్మరణ సభ సందర్భంలో సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం బొంతు రాంబాబు మల్లంపాటి వీరభద్రం చిలకపాటి హనుమంతరావు ఆధ్వర్యంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు టెక్నీషియన్ ఎం నాగేశ్వరరావు ఐ డొనేషన్ సర్టిఫికెట్ను ఈరోజు వారి కుటుంబ సభ్యులు సంక్రాంతి రవికుమార్ కు అందించారు

# పలు గ్రామాల్లో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పలు గ్రామాల్లో పర్యటించారు. తొలిత మండలంలోని శంకర్ గిరి తండా గ్రామంలో శ్రీ సీతారాములు విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంగాపురం తండలో వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు,నెల్లూరి భద్రయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య,బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజని,వంగవీటి నాగేశ్వరరావు,మామిడి వెంకన్న,ధీరవత్ బాలాజీ, మాజీ సర్పంచ్ దండా పుల్లయ్య,కడియాల నరేష్ పాల్గొన్నారు.



# మంటల్లో చిక్కుకుని వృద్ధురాలు మృతి



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్....**
వరి దుబ్బులకు నిప్పు అంటించి కాలుస్తుండగా మంటల్లో చిక్కుకొని ఓ వృద్ధురాలు మృతి చెందిన విషాద ఘటన సత్తుపల్లి మండలంలో చోటుచేసుకుంది. సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామంలో ఓరుగంటి నరసమ్మ (74) అనే వృద్ధురాలు తన పొలంలో ఉన్న పంట వ్యర్థాలను కాల్చేందుకు పొలానికి వెళ్ళింది. వరిగడ్డి దుబ్బులకు నిప్పు పెట్టింది. దీంతో మంటలు క్షణాల్లో నరసమ్మ చుట్టు వ్యాపించటంతో మంటల మధ్యలో వృద్ధురాలు నరసమ్మ చిక్కుకుపోయి శరీరానికి నిప్పు అంటు కోవటంతో తీవ్ర గాయాలు పాలైంది. మంటల్లో చిక్కుకున్న వృద్ధురాలు కేకలు వెయ్యటంతో ఆటుగా వెళ్తున్న స్థానికులు గమనించి హుటాహుటిన ఆసుప త్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే వృద్ధురాలు మృతి చెందింది. సమాచారం అందుకున్న సత్తుపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన పరిస్థితిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మట్టిలో మాణిక్యాలు.... ఆ ఇద్దరు సుపుత్రులు...





## పేదోళ్ల జీవితాల్లో వెలుగులు నింపనున్న జ్యోతులు

## ఒకరికి డాక్టరేట్ పట్టా... మరొకరికి డాక్టర్ డిగ్రీ లభ్యం

**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** వీరు మట్టిలో మాణిక్యాలు... సాధారణ పరిస్థితుల మధ్య పెరుగుతూ వెలుగులు చిందిస్తున్న జ్యోతులు..పేదరికం ప్రతిభకు ఏమాత్రం అడ్డు కాదని నిరూపిస్తున్న ధీరులు.. చదువుపైనే గురి పెట్టి లక్ష్యం సాధించిన విజేతలు...తనలా మట్టిలో వ్యవసాయం చేస్తూ... తమ సుపుత్రులు కష్టపడకూడదనే సంకల్పంతో ఆలోచించి వారిని ఎంత కష్టమొచ్చినా...నష్టమొచ్చినా భరించి... ప్రయోజకులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారా తల్లిదండ్రులు...ఇంతకీ ఆ సోదరులెవరు... ఆ తల్లిదండ్రులు పడ్డ కష్టాల్ని తెలిపే కథనం అందరికి స్ఫూర్తిదాయకమే అవుతుందని ఆశిస్తూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన కళ్లెం ఇంద్రారెడ్డి, మంజుల అనే దంపతులకు ఇద్దరు మగ సంతానమే. వీరికి అమ్మాయిలు లేరు. వీరికి ఉన్న వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేసుకుంటూ... తమ సంతానం సంతోషంగా జీవితం గడపాలని ముందుచూపుతో వారికి ఉన్నత చదువులు చదివించారు.వారు పెట్టిన దూరదృష్టితో పిల్లలు కూడా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంలో తమ పాత్రను పూర్తి బాధ్యతతో నిలుపుకున్నారు. అందులో భాగంగా పెద్ద కుమారుడైన కళ్లెం సాయి సుధీర్ రెడ్డికి ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి ప్రతిష్టాత్మక డాక్టరేట్ పట్టా దక్కింది. "ఫార్మా పరిశ్రమలో వర్కింగ్ క్యాపిటల్ నిర్వహణ, భారత దేశంలోని ఫార్మా కంపెనీలపై ఒక అధ్యయనం" అనే అంశంపై డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్ కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా విశ్వ విద్యాలయం పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకుగాను ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి డాక్టరేట్ పొందడం జరిగింది. డాక్టరేట్ పొందిన కళ్లెం సాయి సుధీర్ రెడ్డిని కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

### డాక్టర్ గా రెండో కుమారుడు కళ్లెం ధీరజ్ రెడ్డి :

కళ్లెం ఇంద్రారెడ్డి మంజుల రెండో కుమారుడు డాక్టర్ కళ్లెం ధీరజ్ రెడ్డి ఢిల్లీ ఫరీదాబాద్ లోని ఈఎస్ఐ మెడికల్ కళాశాలలో డాక్టర్ ఆఫ్ మెడిసిన్ పూర్తి చేశారు. ఎంబీబీఎస్ ని హైదరాబాద్ లోని మల్లారెడ్డి కళాశాలలో పూర్తి చేశారు. ప్రతిభ ఆధారంగా రెండు సీట్లను కూడా మెరిట్ జాబితాలో పొందారు. ఇప్పుడు అదే ఈఎస్ఐ హాస్పిటల్లో డాక్టర్ గా సేవలందిస్తున్నారు.

### ఇనుమడించిన మొండికుంట గ్రామ ఖ్యాతి

ఏజెన్సీ జిల్లా అనే పేరున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట గ్రామం అంటే తెలియని వారు అనేకం.అంతెందుకు జిల్లా, మండల వాసులకే ఎక్కడుందో కూడా తెలియదనడంలో అతిశయోక్తి కాదేమో. అలాంటిది మొండికుంటలో జన్మించిన వారు ఇంతటి అమోఘమైన చదువులు చదివి గ్రామ పరువు ప్రతిష్టను రెట్టింపు చేయడంలో ఆ తల్లిదండ్రులు కళ్లెం ఇంద్రారెడ్డి, మంజుల, కొడుకులైన కళ్లెం సాయి సుధీర్ రెడ్డి, కళ్లెం ధీరజ్ రెడ్డిల కృషి అనిర్వచనీయమనే చెప్పాలి. తమ పిల్లలు ఉన్నత చదువులు చదవాలని కోరుకునే తల్లిదండ్రులకు ఈ రోజుల్లో ఎదురు దెబ్బలు తగులుతున్నాయని, అ పిల్లలు తమ లక్ష్యం వదిలేసి ఆవారగా తిరుగుతూ. డ్రగ్స్, మద్యం ప్రియులుగా మారి ఆయా తల్లిదండ్రులకు మారుతున్నారు. కానీ ఈ కళ్లెం వారి గాలంలో సరిగ్గా ఫిట్ అయి వారి జీవితాల్ని సువర్ణ అక్షరం తో రాసుకునేలా మల్చుకోవడమే నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమని చెప్పక తప్పట్లేదు.

# దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా గుండెపోటుతో రాకేష్ శర్మ మృతి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు గ్రామానికి చెందిన తెగిలిచర్ల రాకేష్ శర్మ(33) అరుణాచలం దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా మృతి చెందాడు. రాకేష్ శర్మ తండ్రి మధు కుమార్ శర్మ జూలూరుపాడు మండలంలోని పాపకొల్లు ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులుగా పనిచేస్తున్నారు.మధు శర్మ మండల పరిసర ప్రాంత ప్రజలకు సుపరిచితులు.కుటుంబ సభ్యుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.రాకేష్ శర్మ తల్లి భవాని తొ రెండు రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలం దైవ దర్శనానికి వెళ్ళాడు.తల్లి కొడుకు కలిసి గిరి ప్రదక్షిణ చేసి స్వామివారిని దర్శించుకున్న అనంతరం తిరిగి ఆటోలో వారు బసచేసిన రూముకు వస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా రాకేష్ కు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.రాకేష్ హైదరాబాద్ లో ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. రాకేష్ కు భార్య,మూడేళ్ల కుమారుడు,6 నెలల కుమార్తె ఉన్నారు.యువకుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలి : ఐఎన్ టియూసి నాయకులు




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కార్మికుల సొంతింటి కళను నెరవేర్చాలని ఐఎన్ టియూసి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఐఎన్టియూసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి కోల్డ్ మేన్స్ లేబర్ యూనియన్ ఐఎన్ టియూసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్రకనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన హైదరాబాదులోని నారాయణగూడ ఐఎన్ టియూసి ఆఫీసులో రెండు రోజులు కొర్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో సింగరేణి గని కార్మికులు ఎదుర్కొంటున్న పలు పెండింగ్ సమస్యలపై చర్చ జరిగింది. దీనిలో ప్రధానంగా సొంత ఇంటి పథకము అమలు కోసం, పెర్క్స్ పై ఉన్న ఆదాయపన్ను మాఫీ గురించి, కార్పొరేట్ మెడికల్ బోర్డు మార్పు కోసం, మెడికల్ అటెండెన్స్ నిబంధనలో సవరణ గురించి చర్చించడం జరిగింది. అదేవిధంగా డిస్మిస్ అయిన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం గురించి సింగరేణి కంపెనీలోనే ఐటి కంపెనీ స్థాపన, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు, 3.700 కంటే ఎక్కువ ఉద్యోగ సంబంధిత కేసుల పరిష్కారానికి ఒకే విడతలో లోక్ అదా లత్ నిర్వహించాలని చర్చించినట్లు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి సింగరేణిచైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కి మెమొరండం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి నీ జనక్ ప్రసాద్ బృందము, కోర్ కమిటీ సభ్యులు కలవడం జరిగిందని, కార్మికుల సొంతింటి పథకం పై వారికి వివరించగా వారు సానుకూలంగా స్పందించారన్నారు. ఈ సమావేశంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్. త్యాగరాజు, జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, వైస్ ప్రెసిడెంట్స్. రజాక్,పితాంబరావు, బ్రాంచ్ సెక్రెటరీ లలిత లక్ష్మి, సెక్రటరీలు పరమేష్ యాదవ్,చిలుక రాజయ్య, డేవిడ్ రాజ్. సీతారామరాజు, రాయమల్లు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం దమ్మపేట మండలంలో పలువురిని పరామర్శించారు. దీనిలో భాగంగా గండుగులపల్లి(గ్రామం)లో కోటగిరి బుజ్జి బాబు, జూపల్లి ఉపేంద్ర బాబు అనారోగ్యంతో బాధపడుతుండగా వారినీ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట తుమ్మల లక్ష్మణ్ రావు,చీకటి శ్రీనివాస్ రావు,శ్రీపాద నాగు,మండవ సత్య,ఎల్లప్రోల సురేష్,తదితరులు ఉన్నారు.

## షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతులమీదుగా ఆదివారం అందజేసారు. ఒక్కరికి రూ 100 116 ల చొప్పున 28 మంది లబ్ధిదారులకు పంపిణి చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకాశంలో సగం కాదు.."ఆమే" ఆకాశం..సంక్షేమంలో సగం కాదు..'ఆమే" అగ్రభాగం..మహిళా సంక్షేమంలో..తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన యావత్ భారత దేశానికే ఆదర్శమన్నారు.అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుంచి ఆరుపదులు దాటిన అవ్వల వరకు అందరినీ కంటికి రెప్పలా కాపాడింది మనసున్న రేవంతన్న కాంగ్రెస్ సర్కార్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ టి వాణి , ఆర్ ఐ వీరాస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెక్కుల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగుపల్లి పంచాయతీ సెక్రెటరీ వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని నాగుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న కోండ్రు నాగేంద్రబాబు, శశి ప్రియ వివాహ వేడుక ఆదివారం ఆయన స్వగ్రామమైన బుచ్చన్న గూడెంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని నూతన వధూవరులకు అక్షతలు వేసి ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామ సహాయం



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని కాపులబజార్ లో చిన్నశెట్టి సత్యనారాయణ కుమారుడు శేశిధర్ రిసెప్షన్ వేడుకలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార , ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఉన్నందాస్ గడ్డలో ఘనంగా మాతృ దినోత్సవం





కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్ )- బిడ్డలకు జన్మనిచ్చి భరతమాత ఒడిలో ఉన్న బిడ్డలను పహల్గామ ఉగ్ర దాడిలో శత్రుదేశం నుండి కాపాడేందుకు వీరులను పంపిన ప్రతి తల్లికి ఇదే మా పాదాంజలి. ఆపరేషన్ సింధూర్ బాధ్యతలో ఉన్న వీరవనితలు మహిళా కమాండర్ సోఫియా కురేషి, వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ భరతమాత సింధూరం మహాశక్తిని చూపించిన మీకు ఇవే మా వందనాలు అంటూ ఉన్నదాసు గడ్డలో మాజీ కౌన్సిలర్లు మునిగడప పద్మ వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో మాతృ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి లేనిదే మనకు జన్మ లేదని ఆ తల్లి నవ మాసాలు మోసి ఎన్నో బాధలకు ఓర్చుకొని జన్మనిచ్చిన బిడ్డలను మంచి బాటలో నడిపించాలని వారి ఎదుగుదలే తన సంతోషమని జీవిస్తుందని వారు అన్నారు. ఆ తల్లికి మనం ఎంతో రుణపడి ఉండాలని నేటి ఆధునిక సమాజంలో తల్లిదండ్రులను చూడనటువంటి కొంత దుర్మార్గ వ్యవస్థ ఉన్నదని అలాంటి వ్యవస్థను ఈ మదర్స్ డే నుండైనా మార్చాలని అన్నారు. తల్లులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి పౌరుల్లో ఉంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. భరతమాతను కాపాడే పదో వార్డుకు చెందిన తెలగరి అభిలాష్, బానోత్ గౌతమ్ బిడ్డలను కన్న తెలగరి మాణిక్యమని, బానోతు సుశీల తల్లులు మన ఇండియన్ ఆర్మీకి అందించి నేటి యుద్ధంలో భాగస్వాములను చేసిన వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే ఉన్నందాస్ గడ్డ వృద్ధాప్య తల్లులను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి అందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సూరి మేని జనార్దన్ ,ఎస్కే జలీల్, బానోతు చందర్, సిపిఐ సీనియర్ నాయకులు కట్ట సత్యనారాయణ, అస్మత్ పాషా, షణ్ముఖ చారి ,రమేష్, మునిగడప స్వరాజ్యం, ముద్దం మార్తమ్మ, బానోతు కమల, సత్యవతి, తెలగరి సౌజన్య ,పద్మక్క ,శ్రీదేవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా నేత లేళ్ల వెంకటరెడ్డి

### మండలంలో పర్యటించి పలు కుటుంబాలకు పరామర్శ







జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) మండలంలోని గుళ్లరేవు గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.పోటీలో ఇరు జట్ల ఆటగాళ్ళతో కలసి టాస్ వేసారు.ఆటగాళ్ళను ఉత్తేజపరచేందుకు వెంకటరెడ్డి బ్యాట్ పట్టి క్రికెట్ ఆడారు.అనంతరం వెంకటరెడ్డి మండల కేంద్రం జూలూరుపాడు,గుండ్లరేవు, రాంపురం తండా,అనంతారం పలు గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,వెంగన్నపాలెం మాజీ ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు,టీపీసీసీ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ నవీన్ రాథోడ్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాయక్,మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్,మెంతుల కృష్ణ,బానోత్ బాలాజీ,కోర్సా రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ క్రమంలో మండలం పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో తవిశల గూడెం పంచాయితీ మాజీ ఉపసర్పంచ్ లింగం శ్రీను తల్లి ఇటీవల మరణించగా ఆమె దశదినకర్మల్లో కొత్వాల పాల్గొని సంతాపం సానుభూతి తెలిపారు. స్థానిక బొల్లేరు గూడెం నివాసి కుంజా శ్యామ్ వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య సొసైటీ డైరెక్టర్లు మైనేని వెంకటేశ్వరరావు(బాబు), ఎర్రం శెట్టి మధుసూదన రావు, అద్దంకెట్లు తుమ్మల శివారెడ్డి, పిట్టల రామారావు, సోమ వెంకటరెడ్డి, పవన్, బై శ్రీను, బండి నాగరాజు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు





పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- మండలపరిధిలోని కేశవాపురం-జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)ను ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు, తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శిం చుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయనైనది.

### భక్తులకు మజ్జిగ వితరణ

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు దాతలు సామినేని రమేష్,లక్ష్మీకుమారి, ,అత్తులూరి రాంబాబు-ధనలక్ష్మీ,మరకల నరసింహారెడ్డి,రాధ, తిరుమలాచారి,లక్ష్మీ, వేణు,రేఖ లు భక్తులకు మజ్జిగను పంపిణీ చేసారు. కార్యక్రమాలను, భక్తుల అవసరమైన ఏర్పాట్లను పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్ పర్యవేక్షించారు.

### నేడు దేవాలయంలో చండీహోమం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహోమం" సోమవారం రోజున జరుపబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516 లు చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను, చండీహోమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడును. హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతీ, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించాలని తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయి





### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

### ముగిసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

### మొదటి ద్వితీయ బహుమతులు ఆళ్లపల్లి సంపత్ నగర్

### బహుమతులు అందజేసిన సాబీర్ పాషా

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. మే డే సందర్భంగా సిపిఐ యూత్ ఆధ్వర్యంలో మల్లుపురి శేఖర్ స్మారకార్థకంగా నిర్వహించిన రెండు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి గెలుపొందిన ఆళ్లపల్లి ఆరిఫ్ ఎ లెవెన్ టీంకు రూ 20వేలు షీల్డ్, ద్వితీయ బహుమతి గెలుపొందిన సంపత్ నగర్ టీంకు రూ 15వేలు షీల్డ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ క్రీడాకారులకు షీల్డ్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ పుట్టి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా, మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా సిపిఐ పార్టీ, యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో 38 జట్లు పాల్గొని స్నేహపూర్వకంగా ఆటలు ఆడారని వారందరికీ, మొదటి బహుమతి పొందిన ఆళ్లపల్లి టీంకు, ద్వితీయ బహుమతి పొందిన సంపత్ నగర్ టీంకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.అలాగే ఈ టోర్నీకి సహకరించిన వ్యాపారస్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.క్రీడల వలన శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని వారన్నారు.ఆటలలో గెలుపు ఓటములు సాధ్యమని స్నేహపూర్వకంగా ఆటలు ఆడుకోవాలని వారు సూచించారు. అలాగే ఈ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించిన నిర్వహణ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, బూరుగడ్డ రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, సిపిఐ గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షాహిద్,సిపిఐ మండల సహాయ కార్యదర్శులు కొమరం హనుమంతరావు, నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య,మాజీ జెడ్పిటిసి గొగ్గెలా లక్ష్మి,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే రహీం, వార్డు సభ్యులు రేసు సురేందర్ ఏఐటీయూసీ మండల అధ్యక్షులు కుంట సహదేవ్,మండల నాయకులు దీకొండ మల్లేష్, యూనిస్, లాజర్,కసనబోయిన నరేష్, మద్దెల వెంకటేశ్వర్లు, రమేష్,క్రికెట్ మేనేజ్మెంట్ సభ్యులు ఆరీఫ్,కుంట నవీన్, అడప సాయి అడప నవీన్ సందీప్ సల్మాన్ ప్రణయ్ సద్దాం సమీర్, కందిమల్ల కుమారస్వామి, సత్య మోజు వినోద్, నిట్ట ప్రవీణ్, చింత చింటూ, దొంగరి మహేష్, వల్లాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఆర్ &బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి ఖమ్మం

## – రేపు "పాలీసెట్–2025 పరీక్ష

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రేపు మంగళవారం నాడు పాలిటెక్నిక్ కళాశాలలో చేరడానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్, పాలీ సెట్ –2025 జరగనున్నదని ,ఎస్.ఆం .బి.జి.ఎన్ .ఆర్ కళాశాల ప్రిన్సిపాల్, ఖమ్మం నగర పాలీ సెట్ కోఆర్డినేటర్ డా.మొహ్మద్ జాకిరుల్లా, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట30 నిముషాలవరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని వెల్లడించారు.ఖమ్మం నగరంలో ఎస్.ఆర్.బి.జి .ఎన్.ఆర్ కళాశాల లో800 మంది, స్వర్ణ భారతి ఇంజనీరింగ్ కళాశాల లో500, కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాల లో500,దరిపల్లిఅనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల లో 500,డీ.ఆర్.ఎస్.డిగ్రీ కళాశాలలో504 మంది విద్యార్థులు మొత్తం 5 కేంద్రాల్లో 2804 మంది విద్యార్థులు పాలీ సెట్ కు హాజరుకానున్నారని తెలిపారు.అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ఎండల తీవ్రత దృష్ట్యా దూర ప్రాంత విద్యార్థులు ఉదయం 9గంటలవరకు, తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.హాల్ టికెట్, ఆధార్ కార్డు తో పాటు ,హెచ్.బి, పెన్సిల్, బ్లూ/బ్లాక్ పెన్ వెంట తిసుకురావాలని తెలిపారు.

## తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన

## తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలో ఆదివారం ఖానాపురం హవేలీ ప్రశాంతి నగర్ లో తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ప్రారంభించి కొలిపాక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని మాట్లాడారు . ఉద్యమకారులు ఎవ్వరు ఐధైర్యపడొద్దు . కేసీఆర్ చెప్పిన మోసపూరిత మాటల వల్లే ఈ రోజు ప్రతిపక్షం లో ఉండటానికి కారణం . ఖమ్మం జిల్లా లో క్రియాశీలక పాత్ర పోషించడమే మన పార్టీ ముందు ఉన్న లక్ష్యం అని కోదండరాం కార్యకర్తలకు పిలుపునిచ్చారు . విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న నాయకులకు ఎప్పుడు ప్రాధన్యత ఉంటుందన్నారు . కోట్లాడి తెలంగాణ తెచ్చిన దాంట్లో మనం ముందు వరసలో ఉన్నాం అని ఇపుడు చివరి వరుసలోకి నెట్టివేయబడ్డదానికి కారణం గతపాలకుల కుటీలత్వమే కారణం అన్నారు . జై తెలంగాణ అంటే ఆనాడు నవ్విన వాళ్ళు ఉన్నారనికొందరు ఆంధ్ర నాయకులు హేళన చేసి అవమానిస్తే రక్తం సల సల మసీలేదని గుర్తుచేశారు . ఎంత అవమానించినా మొక్కవోని దీక్షతో పోరాడమని , ఎంతోమంది ప్రాణత్యాగాల ఫలమే తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయిందన్నారు . నిప్పు కొరకాస్ లాగా మండి బలిదానాలు చేసుకున్న విద్యార్థులు ఎందరో ఈ రాష్ట్రం కోసం పోరాడితే ఈనాడు ఏదో పదవులు ఆశించి ఆనాడు పోరాడలేదని ప్రచారాలు చేయడం కేసీఆర్ కుటుంబం పనిగా పెట్టుకుందన్నారు . తెలంగాణ వస్తె బ్రతుకుతో పాటు బ్రతుకుదెరువు ఉంటది అనుకున్నాం కానీతెలంగాణ వచ్చినాక మనల్ని పక్కకు నెట్టేశారని ఆవేదన వ్యక్తంచేశారు . తెలంగాణ ను పక్కకు పెట్టీ భారత పార్టీ పెట్టుకున్నరు ఇంత పోరాడినందుకు కనీసం ఇల్లు అయినా ఇస్తారనుకున్నాం కానీ ఇవ్వలేదని అన్నారు . ఈ ప్రభుత్వంలో కాస్త గుర్తింపు వచ్చిందని కౌన్సిల్ లో కూడా ఉద్యమ కారులు గురించి లేవనెత్తాను అన్నారు . ప్రతి ఉద్యమ కారుడికి 250 గజాల జాగా ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు . ఉద్యమ కారుల మిగిలిన దానికి కూడా పోరాడాల్సిన అవసరమే ఉన్నది .మన ఆకాంక్ష ను ప్రభుత్వానికి తెలిజేస్తా , హామీ అమలు అయ్యేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు . ఉద్యమ రికార్డు ను కాపాడాల్సిన అవసరం ఉందనికేసీఆర్ పాత్ర లేదని అనను కానీ , ఆయన పాత్ర తక్కువఅనిసకల జనుల పోరాట ఫలమే తెలంగాణ సాధ్యం అయిందన్నారు . చరిత్ర వక్రీకరించబడుతుంది , దాన్ని మనం మార్చాలని కేవలం కేసీఆర్ మాత్రమే తెలంగాణ సాధకుడని , ఉధ్యామకారులను హేళన చేసి బలవంతంగా పక్కకు నెట్టివేశారని వివరించారు . పార్టీ ఐతే పెట్టాం కానీ , డబ్బుల తో నిండిపోయిన ఈ రోజుల్లో నెట్టుక రాలేకపోతున్నామని రాజకీయాలు డబ్బు చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగాలని కోరుతున్నట్లు ప్రకటించారు . ఖచ్చితంగా రాజకీయాలు మారాలనిజిల్లాలో , రాష్ట్రం లో మా బలం



తక్కువే అయినా 7 ఏళ్లు గడిచినా కూడా దుకాణం బంధు మాత్రం చేయలేదన్నారు . కాళేశ్వరం వద్దు అన్నా కేసీఆర్ వినలేదన్నారు .కరెంట్ కొనుగోలులో కూడా లోపాలున్నాయన్నాం . ఇపుడు మేము చెప్పింది నిజం అయిందని స్పష్టం చేశారు . పని చేసుకుంటూ పోతే ఫలితం అదే వస్తుందని100 ఏళ్ళు పోరాడితే గాని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మనషులుగా మిగలాలి డబ్బులుగా , భూములుగా కాదన్నారు . 7 ఏళ్లలో చాలా నిస్పృహకు గురయ్యాం కానీ మూత వేసుకోలేదని ఎక్కడో ఒక దగ్గర లక్ష్యాన్ని చేరుకుంటాం అని కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించాలని నాయకులకు సూచించారు . త్వరలో విస్తుత స్థాయి సమావేశం ఉంటుందని నిరుద్యోగం ఈ జిల్లాలో బాగా ఉందని , ఉపాధి అవకాశాలు లేక మాదక ద్రవ్యాలకు , డ్రగ్స్ కు అలవాటు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు . కుల గణన గొప్ప విషయం అని కష్టం లేకపోతే ఫలితం ఉండదు . మా కష్టానికి ప్రతిఫలమే తెలంగాణ రాష్ట్రం మేమే , మాకే అంటే కుదరదు మానవీయ మార్చేందుకు మీరందరూ కలసి రావాలి . వారం రోజుల్లో జిల్లా కమిటీ ప్రకటిస్తాం అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గోపగాని శంకర్రావు , తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులుగా షేక్ సర్దార్ హుస్సేన్ , తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ , రాష్ట్ర యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలీం పాషా , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు , ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటిన ఆసరయ్య , ఖమ్మం నగర నాయకులు ఎస్కే మహబూబ్ బాషా , జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ , వైరా నియోజకవర్గ నాయకులు ఎస్కే అక్బర్ , డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య ప్రముఖులు




**వైరా టౌన్ (సూర్య న్యూస్ ):–**

వైరా నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా భాధ్యతలు చేపట్టిన పుప్పాల రామారావుని ఆదివారం ఆర్యవైశ్య ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని, మున్సిపాలిటీలో ట్రాఫిక్ సమస్యలను తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఎస్ఐ ను కలిసిన వారిలో తెలంగాణ ఆర్యవైశ్య చైర్మన్ కల్వ సుజాత ముఖ్య అనుచరుడు,అభిమాన సంఘ నాయకుడు గ్రంధి ప్రవీణ్ కుమార్, మిట్టపల్లి రాఘవరావు,జీవివి రవికుమార్ ( కాంగ్రెస్ సేవాదళ్ వైరా మండల అధ్యక్షులు వాసవి క్లబ్ సెక్రటరీ ) తాడికొండ రాము,మోరి శెట్టి జనార్ధన్,మైలవరపు శ్రీనివాసరావు( వాసవి క్లబ్ ట్రెజరర్ ) కొణతం రాజా తదితరులు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంలు స్థానికంగా నివాసం ఉండాలి

**– గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఏఎన్ఎంలు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి**

**–పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి**

**– శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకోవాలి**

**–ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**

గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను దగ్గర చేసింది ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్ల సిబ్బంది పనిచేసే చోట నివాసము ఉండకుండా. ఎక్కడో ఉంటూ రాకపోకలు చేయడం వల్ల ఒక్కొక్కసారి అర్ధరాత్రిసేవలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారువైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే ఏఎన్ఎంలు, కాంట్రాక్టు సీహెచ్వో/ఎంఎల్హెచ్పీలందరూ స్థానికంగా పనిచేసేచోటే నివాసం ఉండాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల నాగభూషణం మాదిగ ఓ ప్రకటనలో తెలిపారు నిబంధనల ప్రకారం స్థానికంగానే నివాసం ఉండాలి. దీనికి భిన్నంగా పలువురు స్థానికంగా నివాసం ఉంటున్నట్టుగా కేవలం కాగితాల్లో చూపిస్తూ సమీప పట్టణ ప్రాంతాల్లో ఉంటూ రోజూ రాకపోకలు సాగిస్తున్నారు. వీరిలో కొందరు ఎంఎల్ హచ్పీ లైతే సొంతంగా క్లినిక్లను నిర్వహించుకునేవారూ లేకపోలేదు ఐదు వేల జనాభాకు ఒకటి చొప్పున ఈ ఉప కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో ఇద్దరు ఏఎన్ఎంలు, ప్రతి వెయ్యి జనాభాకు ఒక ఆశావర్కర్ చొప్పున ఉండి ప్రభుత్వ వైద్య సేవలను, పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు . గర్భిణుల వివరాలు సేకరించడం, వారికి అవసరమైనప్పుడు సహాయ సహకారాలందించడం, ఆసుపత్రికి తీసుకువెళ్లడం లాంటి పనులు ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు చేస్తున్నారు. కానీ మీరు స్థానికంగా ఉండకపోవటం వల్ల రాత్రి వేళలో గర్భిణీలకు ఏదైనా అనారోగ్య సమస్యలు ఏర్పడితే ఏఎన్ఎమ్ లు అందుబాటులో ఉండకపోవడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్ఎంపీలను, పీఎంపీలను ఆశ్రయించాల్సి వస్తున్నది అందుకే ఏ ఎం ఎం లు స్థానికంగా నివాసం ఉండేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఏఎన్ఎంలు స్థానికంగా ఉండేలా చూడాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరుచున్నాడు